29న శ్రీఏరువాకమ్మ ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని వలసపల్లె రస్తాలో కొలువుదీరిన శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 29వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుండి మహాగణపతిపూజ, కలశస్థాపన, అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకు మార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యా హ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని సాయంత్రం 4 గంటల నుండి అమ్మవారి గ్రామోత్సవం నాలుగురోడ్ల కూడలి వరకు కొనసాగుతుందని వారు వివరించారు. ఇదిలా ఉండగా ఆలయ వార్షికోత్సవ నేపథ్యంలో అమ్మవారి పూజలకై ఇతర ప్రాంతాల నుండి పూలను ప్రత్యేకంగా తెప్పించనున్నారు. ఆలయాన్ని శోభాయ మానంగా అలంకరించేందుకు పనులు చేపట్టారు. ఇటీవలే ఆవుల పబ్బం (జాతర) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన విషయం విదితమే. అదే తరహాలో వార్షికోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నారు.

రెడ్డి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి పదవికి నాగభూషణ్ రెడ్డి రాజీనామా

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: రెడ్డి సంక్షేమ సంగం ప్రధాన కార్యదర్శిగా నాగభూషణ్ రెడ్డి రాజీనామా చేస్తున్నట్లు రెడ్డి సక్షేయ సంక్షేమ అధ్యక్షునికి రాజీనామా లేఖను పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరములు క్రితము రెడ్డి సంక్షేమ. సంఘ సభ్యులందరూ కలిసి ఏక గ్రీవముగా నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్ను కోవడం జరిగింది. కమిటీ సహాయ సహకారములతో మన మదనపల్లి పట్టణములోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో కూడా రెడ్డి సంక్షేమ సంఘమునకు ఎంతో కీర్తి ప్రతిష్ఠలు తేవడం జరిగినది. కమిటీ సభ్యులలో ఐకమత్యం లోపించడము, ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడము, ఆ నిందాఆ రోపణలు ఋజువు చేయలేక పోవడము, దీనిని సభ్యులందరూ ఖండించ లేక పోవడం, కమిటీ సభ్యులందరూ కలిసి సంఘమును అభివృద్ధి లోనికి తీసుకు రాలేక పోవడము, అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులకు తెలియకుండా ఎవరికివారే నిర్ణయములు తీసుకోవడం నాకు బాధ కలిగించినది. అందువలన సంఘము ముందుకు పోవుటకు, సంఘము యొక్క కీర్తి ప్రతిష్టలు దెబ్బ తిన కూడదనే సంకల్పముతో నేను ఆదివారం నా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేయుచున్నాను.

మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: నియోజకవర్గం గుడిపల్లి మండలం నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ యాదవ్ ఖండించారు. ఈ సందర్భంగా అంగళ్ళు టీడీపీ కార్యాలయం నందు శనివారం నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి యే మూలకు వెళ్ళినా కనబడు తుందన్నారు. మెడికల్ కాలేజీ, ద్రావిడ యూనివర్సిటీ ఏర్పాటు, రైతులు వలసలు పోకుండా ఇజ్రాయిల్ వ్యవసాయాన్ని అందుబాటులో కి తీసుకు రావడం అభివృద్ధి కి నిదర్శనమని చెప్పారు. రైతులు పండించిన కూరగాయలు 100 కిలోమీటర్ల దూరంలో గల కర్ణాటకలోని కేజీయఫ్, బెంగుళూరు నగరానికి, అటు తమిళనాడుకు సరఫరా చేస్తున్నారంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. గతంలో టిడిపి 90 శాతం పూర్తి చేసిన హంద్రీనీవా పనుల్లో మిగిలిన పది శాతం పనిని ఈ నాలుగెళ్ళ కాలంలో చేయలేని మీరా చంద్రబాబు నాయుడుని విమర్శించేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెజారి సదాశివ, ఉత్తరాది శ్రీనివాసులు, సుధాకర్, రామచంద్ర రెడ్డి, బొగ్గు భాస్కర్, మల్లికార్జున, మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, అంజి లు పాల్గొన్నారు.

పాడి రైతులకు వరం .. పశు బీమా పథకం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ పశు బీమా పథకం పాడి రైతులకు వరం లాంటిదని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి అన్నారు. ఆదివారం వాల్మీకిపురం మండలం బూడిదవేడు గ్రామంలో పశు బీమా పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పాడి రైతుల శ్రేయస్సు కోరి సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని , దీనివలన రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. అనారోగ్యం రీత్యా గాని, ప్రమాదవశాత్తు గాని పశువులు మరినిస్తే ప్రీమియంను బట్టి రూ. 30 వేలకు పైగా బీమా సాయం పొందవచ్చునని ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లోని పలువురి రైతులు ఈ పథకాన్ని వినియోగిం చుకుంటున్నారని , ఇంకా బీమా చేసుకొని రైతులు ఈ నెలాఖరులోపు చేసుకోవాలన్నారు. రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ఆశయమని, రైతులు బాగుంటేనే సమాజం ప్రగతి పథాన నడుస్తోందన్నారు. ఆర్బీకే కేంద్రాల ద్వారా రైతులుకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు, రైతు భరోసా పథకం రైతుల ఆత్మస్థైర్యాన్ని నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, వాల్మీకిపురం ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, వ్యవసాయ, అధికారులు హేమలత , సరిత, సహాయకులు ఫర్హత్ , సురేంద్ర రెడ్డి రైతులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పల్టీలు కొట్టిన స్కార్పియో

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : కడప జిల్లా కలస పాడు మండలం శంఖవరం గ్రామం సమీపన స్కోర్పియో వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ వాహనం ప్రొద్దుటూరు నుండి ఈ రామాపురంనకు వివాహానికి వచ్చింది. అనంతరం తిరుగు ప్రయాణం లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ స్కార్పియో వాహ నంలో ఏడు మంది ఉండగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మిగి లిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయాలైన వారిని చికిత్స కోసం 108 వాహనం సహాయంలో పోరుమామిళ్ల ఆసుపత్రికి తరలిం చారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల పోలీసులు ఆదివారం మాలెపాడు గ్రామ సమీపంలో కంపచెట్ల మధ్య మంగతాయి జూదం ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఎస్ఐ సంజీవరెడ్డి సారధ్యంలో జూదరులపై దాడులు జరిగాయి.

మానవత నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప: పులివెందుల ఆదివారం పెన్షనర్స్ భవనంలో మానవత సంస్థ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ప్రసిడెంట్గా నంబూరి సుబ్బారాయుడు, సెక్రటరీగా జి.చంద్రశేఖరరెడ్డి, కోశాధికారిగా బండి.హరిశ్చంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంటుగా యస్. విశ్వనాథరెడ్డి, జాయింట్ సెక్రటరీగావై.శ్రీనివాసరెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్సుగా సోమా పద్మావతి, పి.క్రిష్ణమూర్తి, సి.రవిశంకర్ , సి.వి.భాస్కరరెడ్డి, రీజనల్ కన్వీనర్గాపిసి.ఆంజనేయులు జిల్లామెంబరుగా చవ్వాక్రిష్ణారెడ్డిగారిని ఎన్నుకోవడం జరిగిందని మానవత సంస్థ సభ్యులు తెలిపారు.

నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పారాజు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యమం విరమించిన సరే నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూనే ఉంటామని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కడప ఎన్జీవో కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మాట ఇచ్చిన ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ రద్దు చేయడం శుభపరిణామన్నారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. సమస్యలు విని సానుకూలంగా స్పందించి, పరిష్కరించిన సీఎంతో పాటు సీఎస్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. 200 శాఖలను మూడు విభాగాలుగా విడదీసి అందరి తో చర్చలు చేయడం హర్షణీయమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే పని చేస్తున్నారన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. తక్కువ జీతం వచ్చే వారికి రేషన్ కార్డు, ప్రభుత్వ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతున్నామన్నారు. సీఎఫ్ఎంఎస్ లో పేరు ఉన్న కారణంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఆగిపోయాయి అనంతరం ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏపీ జెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ జనరల్ పరిస్థితి దామోదర్ రావు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేసిన నాయకులు ఏపీజేఏసీ కడప జిల్లా చైర్మన్ ఆర్ జీవన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కేకే కుమార్, కర్నూలు జిల్లా చైర్మన్ వి గిరి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, అన్నమయ్య జిల్లా చైర్మన్ నరసింహ కుమార్, ప్రధాన కార్యదర్శి అనంతపురం జిల్లా చైర్మన్ దయాకర్, ప్రధాన కార్యదర్శి పిఎస్ కాన్, సత్యసాయి జిల్లా చైర్మన్ మోహి నుద్దీన్, ప్రధాన కార్యదర్శి జి వై పి రావు తో పాటు అయ జిల్లా నాయకులు అందర్నీ ఎపిపిటిడి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రభాకర్, జోనల్ కార్యదర్శి ఎస్.రాజశేఖర్ ఈ అభినందన సభలో శాలువాలు కప్పి పూలదండలు వేసి మెమొంటోలు అందజేసి సత్కరించే అభినందించారు. ఈ 92 రోజుల ఉద్యమంలో జిల్లా పర్యటనల ద్వారా ఎన్నో డిపార్ట్మెంట్లు కార్పొరేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధాన స్కీమ్స్ తో నడుస్తున్న సంస్థలలో అనేకమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగుల బాధలను ఆవేదనను మున్సిపల్ కార్మికులు ఉద్యోగుల బాధలను గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ బాధలను తెలుసుకోగలిగాం భవిష్యత్తులో వారి సమస్యలు పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని గొప్ప రాజు పలిశెట్టి దామోదరావు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం క్లాస్ 4 ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మల్లేశ్వరరావు, గ్రామ వార్డు సచివాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ ఆరలయ్య, సైపిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్, జేఏసీ కోశాధికారి రోనాల్డ్ నాయకులు పాల్గొన్నారు.

ధార్మిక సేవల దిశగా చెన్నూరు

విశాలాంధ్ర - చెన్నూరు : స్వార్థ ప్రయోజనాలే ధ్యేయంగా సాగుతున్న సమాజంలో ధార్మిక సేవల దిశగా చెన్నూరులో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా చేసుకుని చెన్నూరు కు చెందిన కడప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, అనేక సంస్థలకు అధ్యక్షునిగా ఉన్న జీ ఎన్ భాస్కర్ రెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఆధ్యాత్మిక సేవలు వైపు నడిపిస్తున్నారు. ఇందుకుగాను శనివారం రాత్రి జరిగిన మానవతా సేవా సంస్థ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆ సంస్థ నూతన అధ్యక్షునిగా జిఎన్ భాస్కర్ రెడ్డిని గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ గ్రామ పెద్దలు కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్షుడు జిఎన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత విద్వేషాలు మానుకొని సన్మార్గంలో నడిచే విధంగా, ఆధ్యాత్మిక సేవలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు తేవాలంటే అది ఒక యువతతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎవరైనా ఒక కుటుంబం కాని, ఒక వ్యక్తి గాని ఆపదలో ఉన్న, ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నట్లయితే వారికి తోడ్పాటు అందించి వారికి అవసరమైన సహాయ సహకారాలు చేసినప్పుడే మనిషి జీవితానికి పరమార్థం అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం చేస్తే ఆ ఇంట ఆనందం ఉన్నట్లయితే ఆ ఆనందం చూసి మన కుటుంబాలు సంతోషిస్తాయని, అలాంటివారి ఆశీస్సులు మనకు మన కుటుంబాలకు ఉంటాయన్నారు. తాను చేసిన చెవులను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ, తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. సంస్థ శాశ్వత అధ్యక్షుడు జయభారత్ రెడ్డి, డైరెక్టర్స్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి చంద్రమౌళి, ఆరవేటి శ్రీనివాసరాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మహిళపై వేట కొడవలితో దాడి..

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి మండలంలోని వేంపల్లి లో భూ తగా దాల కారణంగా ప్రత్యర్థి రాణి(30) అనే మహిళను వేట కొడవలితో నరికి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధ్యతరాలి కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేంపల్లిలో కాపురం ఉంటున్న లేట్ దినకర్ భార్య జె.రాణి వ్యసాయని భూమి, ఇళ్ల స్థలాలను తన మామ కొడుకు శంకర అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న రాణి పెద్ద మనుషల సమక్షంలో జరుగుతున్న భూమి కొలతలను అడ్డుకుంది. దీంతో రెండు వర్గాల మధ్య గొడవలు జరిగాయి. ఈ గొడవలు ఆగ్రహించిన శంకర రాణి ని వేట కొడవలితో నరికి చంపడానికి ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని స్థానికులు వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్సల అనంతరం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని సూచించడంతో కుటుంబికులు రాణిని బెంగళూరుకు తరలించారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

చేనేతలకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : మాధవరం చేనేత పద్మ శాలీల సంఘం తరపున ఒంటిమిట్ట శ్రీ కోదండరామ గుడి పరిధిలో చేనేతల కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు కావలసిన స్థలాన్ని మంజూరు చేయించాలని, మరి సదరు షాపింగ్ కాంప్లెక్స్ భవనం నిర్మాణం ఎకరా స్థలాన్ని మంజూరు చేయించమని స్థానిక చేనేత సంఘాల ప్రతినిధులు సర్పంచులు, కుల సంఘ నాయకులు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డిని కోరగా వారు సానుకూలంగా స్పందించి సదరు విషయం సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ఒంటిమిట్ట అభివృద్ధిలో భాగంగా చేనేత కార్మికులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు కావలసిన స్థలాన్ని నిధులను సమకూరుస్తామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగు అనుమతులు తప్పకుండా తీసుకొని వస్తామని అవసరమైతే నిధులను ఎంఆర్ కే కన్స్ట్రక్షన్ ద్వారా భవన నిర్మాణాలకు అవసరమగు ఖర్చును భరిస్తామని స్వయంగా ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యేకి చేనేత సంఘాల వారు, చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేసారు.

నోరూరిస్తున్న అల్లనేరేడు పండ్లు

విశాలాంధ్ర-వేంపల్లె: అల్లనేరేడు పండ్లను చూస్తే ప్రతి ఒక్కరికీ నోరూరి స్తుంది, సమయంకావడంతో అవి మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. వీటి ధర మొదట ఎక్కువగా ఉన్నా ప్రస్తుతం తగ్గినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొదట కిలో వంద రూపాయలు పలికిన నేరేడు పండ్లు ప్రస్తుతం కిలో రూ.50లు నుంచి రూ.80ల వరకు పలుకుతోంది. ధరను బట్టి చూస్తే సామాన్యులకు కూడా ధరలు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. రవానా చార్జీలు విపరీతంగా పెంచడం వల్ల తమకు గిట్టుబాటు ధర లభించాలంటే అల్లనేరేడు పండ్లను పెంచకతప్పదని వ్యాపారులు చెబుతున్నారు. అల్ల నేరేడు పండ్లను ఔషధ గుణాల రేడు అని పిలుస్తారు. బిపి షుగర్ తదితర వ్యాధిగ్రస్తులకు ఈ అల్లనేరేడు పండ్లు దివ్య ఔషధముల పని చేస్తాయి. ఇవి ఎక్కువగా వంకలు వాగులు బావుల వద్ద వీటి సంపద కనిపిస్తుంది. అయితే ప్రస్తుతం పులివెందుల ప్రాంతంలో అక్కడక్కడ అల్లనేరేడు సాగు రైతులు చేపట్టినట్లు తెలుస్తోంది. వీటి పెంపకం కష్టమైన తర్వాత మంచి ఫలితాలు వస్తాయని సాగు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అల్లనేరేడు పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని క్రయ విక్రయాలు సాగిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. వీటిలో పొటాషియం అధిక స్థాయిలో ఉందని గుండె ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ అల్లనేరేడు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని వైద్యులు చెబుతున్నారు. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోటిని శుభ్రపరచడమే కాకుండా దంతాలు చిగుళ్ళను దృఢపడేలా చేస్తాయని వైద్యులు తెలిపారు. చక్కెర స్థాయి నిలువలు ఎక్కువ కాకుండా చూస్తుందని గుండె కండరాలు గట్టిపడకుండా ఉండేందుకు కృషి చేస్తాయని వైద్యులు వెల్లడించారు. కాలక్రమేణా వంకలు వాగుల్లో కనిపించే అల్ల నేరేడు చెట్లు అంతరించిపోయాయి. ప్రస్తుతం సాగు చేసిన ప్రాంతాల నుంచి అల్లనేరేడు పండ్లను కొనుగోలు చేస్తున్నారు. అల్లనేరెడ్డి సంపదను కాపాడుకోవాలంటే సాగు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా రైతన్నలు కృషి చేస్తారని ఆశిద్దాం.

'మానవతా ' నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - రాజంపేట: నిస్వార్థ సేవకు ప్రతిరూపమే మానవతా సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని వై నంద కిషోర్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక సరస్వతి విద్యా మందిరం ఆవరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నంద కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు రాటాల గోపి, రామాంజనేయ రెడ్డి పర్యవేక్షణలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా యస్. అబ్దుల్లా, కార్యదర్శి గా కలికిరి సురేష్ మరియు కోశాధికారి గా మంచికంటి రవి, వివిధ శాఖల సభ్యులు గా యు పి రాయుడు, బొట్టా రామచంద్రయ్య, రేవూరి వెంకటేష్, నాగరాజు, వి. వెంకట సుబ్బయ్య, కె. సూర్య నారాయణ, నీలి. రవీంద్ర బాబు మరియు మహిళ విభాగం నుండి రేఖ ప్రమాణం చేశారు. ఎన్నికైన ఈ కమిటీ 2023-24 సంవత్సరం లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ తరపున హాజరైన ప్రతినిధులు ప్రసంగిస్తూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తుందని, దీనిని ప్రతి మండలంలో యూనిట్ ఏర్పాటు చేసుకుని స్థానిక మానవత సభ్యులు ఎంతో మందిని సభ్యులు గా చేర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో అతిథులుగా జిల్లా విభాగం నుండి వీరారెడ్డి, వెంకట సుబ్బయ్య మరియు స్థానిక విభాగం నుండి తుంగా. రమణా రెడ్డి, పతకమూరి. వెంకట రమణ, పి. సి. యన్ మూర్తి, పోకల ప్రభాకర్, బి. శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బి. కోడూరు మండలం దంతలపల్లె సమీపంలో కొత్త రోడ్డు వద్ద బైకు, డిజైర్ కారు ఢీ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో పోరుమామిళ్ల నుండి నల్లవాగు పల్లెకు చెందిన చెన్నయ్య అను వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 వాహనం ద్వారా పోరుమామిళ్ళ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బికోడూరు పోలీసులు సంఘటన స్థానానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

27 నుండి సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు

తొలిసారిగా టిటిడి ఆధ్వర్యంలో -జులై 4న స్వామి వారి కళ్యాణం - ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు: ఈవో నటేష్ బాబు

విశాలాంధ్ర-నందలూరు :: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా మొదలవనున్నాయి. తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో స్వామి వారికి బ్రహ్మోత్సవాలు జరగడం విశేషం. గత సంవత్సరం శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయం టిటిడిలో విలీనం జరిగిన విషయం విదితమే. దీనితో టిటిడి వారు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరపనున్నారు. ఈ నెల 27 నుండి అనగా మంగళవారం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు మొదలవుతుండగా జులై 4వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నది. పది రోజులు స్వామి వారి కైంకర్యాలతో పాటు పలు వాహన సేవల అనంతరం జులై 7 వ బ్రహ్మోత్స వాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి డిప్యూటి ఈవో నటేష్ బాబు మాట్లాడుతూ తొలిసారిగా శ్రీ సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు టిటిడి ఆధ్వర్యంలో జరగనున్నాయని, ఈ బ్రహ్మోత్సవాలకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ఆలయంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనులను ఎంతో వైభవంగా అలంకరించి తీర్చిదిద్దామని, భక్తులందరూ విరివిగా పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గతంలో మాదిరి కళ్యాణ రోజున స్వామి వారి అన్న ప్రసాదం ఆలయ ఆవరణలోనే దాదాపు పది వేల మందికి అన్న ప్రసాదాలు అందిస్తున్నామని అన్నారు. ఇదిలా వుండగా ఆలయ బయటి ఆవరణలో కూడా దాతలు అన్నప్రసాదా లు అందించేందుకు కృషి చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మండల ఎంపిపి మేడా భాస్కర రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవడం విశేషం. తొలిసారిగా టిటిడి ఆధ్వర్యంలో జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా వేచిచూస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పులివెందుల కమిటీ నియామకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పులివెందుల అసెంబ్లీ కమి టీసీ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య నియమించారు. అధ్యక్షుడుగా నికిల్, ఉపాధ్యక్షుడుగా రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా యన్.పుల్లయ్య, వెంగల్ రెడ్డి, కార్యదర్శులుగా నాని, స్టాలిన్ బాబు,తరుణ్ కుమార్ రెడ్డి, శరత్ చంద్ర, చిన్నా,జగన్, అఖిల్లను నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్అండ్బి గెస్ట్ హౌస్లో రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర ఇంచార్జ్ మమత మాధవ్,రాయలసీమ కాంగ్రెస్ ఇంచార్జీ జంగా గౌతం ఆదేశాల మేరకు నూతన కమిటీని నియమించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమమ్ కోసం నిరంతరం కృషి చేయాలని వారికి సూచించారు. అలాగే కార్మికుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం నిఖిల్ మాట్లాడుతూ కార్మిక విభాగం అసెంబ్లీ అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర ఇంచార్జ్ మమతకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరంతరం కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం ప్రొద్దుటూరు అధ్యక్షుడు ఎల్లయ్య, కడప నగర అధ్యక్షుడు ఉదయ్, టాక్సీ డ్రైవర్ జిల్లా నగర అధ్యక్షులు విక్కీ, హబీబుల్లా, ఖలందరు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పట్టుకోల్పోతున్న వైసీపీ

రాజకీయాలు నచ్చకనే పార్టీ కార్యక్రమాలకు దూరం

విశాలాంధ్ర -సుండుపల్లె : రాజంపేట నియోజకవర్గంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. నాయకుల మధ్య విభేదాలు నచ్చకనే పార్టీ కార్యక్ర మాలకు దూరంగా ఉన్నానని నియోజకవర్గంలో వైసిపి పట్టు కోల్పోతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరు మలరెడ్డి శివారెడ్డి ఆదివారం తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కార్యకర్తలను గాలికి వదిలేయడం నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, ప్రధాన కార్యకర్తలు వారి స్వార్థం కోసం రాజకీయాలు నడపడం వాటికి నియోజక వర్గ నాయకులు వత్తాసు పలకడము హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. దీనికితోడు కొంతమంది రెచ్చిపోయి మాట్లాడుతున్నా పట్టించుకోకపోవడం బాధగా ఉందనీ అన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు సముచిత స్థానం లేదు. పార్టీలో జరుగుతున్న పలు కార్యక్రమాలు నచ్చకనే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. రాజంపేట రాజకీయాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకులకు అవమానం గాను నష్టం గాను వున్నాయి. ముఖ్యంగా ఈమధ్య కరపత్రాల పంపిణీ చేయడం విమర్శలు చేయడం పూర్తిస్థాయిలో నష్టం చేకూరుస్తున్నాయని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుట్టినపుడు మండలంలో జండా నాటిన వాడిని జగనన్న,ఎంపీ కోసం ఎన్నికల్లో తిరిగినాను. మండల కేంద్రం నడి ఒడ్డున భైరవ గుట్ట సమీపంలో వైయస్సార్ విగ్రహం ఏర్పాటు చేశాను. జగనన్నా రాజంపేట నియోజక వర్గంలో నాయకులకు ఎన్నికలోస్తే ప్యాకేజీ కావాలి పార్టీ వస్తె పదవి అడుగుతారు. పార్టీ కార్యకర్తలను తీవ్రంగా విస్మరించారని తెలియజేశారు. నన్ను క్షమించండి రాజంపేట నియోజకవర్గంలో రాజకీయం నచ్చకనే పార్టీకి దూరంగా ఉన్నానని పేర్కొన్నారు.

పాత కలెక్టరేట్ ఆధునీకరణకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మన జిల్లాకు అద్భుతమైన వరంగా ఉన్న పాత కలెక్టరేట్ భవనాన్ని ఆధునీకరించేందుకు కృషి చేయాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం స్థానిక పాత కలెక్టరేట్ లోని ఇంటాక్ కార్యాలయంలో జిల్లాలోని వారసత్వ సంపదను గుర్తిం చడం గురించి సభ్యులతో చర్చించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ పాత కలెక్టరేటును సంరక్షించుకొని ఆధునీకరిస్తే ఆదాయంతో పాటు అద్భుతమైన వారసత్వం దక్కించుకున్న వారమవుతామని తెలిపారు. ఇంటాక్ ఆధ్వర్యంలో ఇప్పుడున్న గ్రంథాలయంతో పాటు గ్రామీణ వ్యవసాయ పనిముట్లతో ప్రత్యేకంగా మ్యూజియం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సంస్థ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి అధ్యక్షుడుగా వ్యవహరించి మాట్లాడుతూ జిల్లాలో మొన్నటివరకు జానపద పాటలను డాక్యుమెంటేషన్ చేశారని ప్రస్తుతం మొన్నటి తరం ప్రముఖుల చేతిరాతను సేకరించి రక్షించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. పర్యాటక శాఖ పూర్వ అధికారి రాజశేఖర్ రెడ్డి జిల్లాలోని వారసత్వ సంపద గల ప్రాంతాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా కోకన్వీనర్ పి.వి. సుబ్బారెడ్డి, కొండూరు జనార్దన రాజు ఆధ్వర్యంలో జానపద యువ గాయని సరళను ఘనంగా సత్కరించారు. పద్మ ప్రియ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తన శిష్య బృందంతో రూపొందించిన జిల్లా పర్యాటక ప్రాంతాలకు సంబంధించి పోస్టర్లను చిన్నపరెడ్డితో పాటు ఇతర సభ్యులు ఆవిష్కరించారు. ఆకాశవాణి కడప కేంద్రం కళాకారుడు గౌరీ శంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, వి. గౌరి శంకర్, పూర్వ అధ్యక్షులు జోజిరెడ్డి, మాకం నాగరాజ, భారవి, సంజీవరెడ్డి, బాల యల్లారెడ్డి, రేడియో గంగాధర్, బోగాల కొండారెడ్డి, ముఖేష్, ఎల్లేశ్వరావు, దేవతి రవి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఆకృతి కిషోర్, ప్రొఫెసర్ సుబ్బారెడ్డి ఇంటాక్ సభ్యత్వం స్వీకరించారు.

పార్లమెంట్ మహిళ కార్యనిర్వహక కార్యదర్శిగా పూజారి కాంతిప్రియ

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంకు చెందిన శ్రీమతి. పూజారి క్రాంతి ప్రియ (గిరిజ) ఐన నన్ను రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి గా నియమించడం జరిగిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం చేస్తున్న కృషిని , పట్టుదల ను గుర్తించి నన్ను ప్రోత్సాహించి , నాకు భాద్యతలు ఇచ్చినందుకు గౌరవనీయులైన అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు,పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఎదుగుదల కోసం నిత్యం ప్రజలకు ,నాయకులకు అందుబాటులో ఉంటానన్నారు.నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాజంపేట టీడీపీ నాయకుడు,విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా




ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర- కడప: నగరం లో స్థానిక నాగరాజుపేట లోని మెడికేర్ హాస్పిటల్ అద్వర్యం లో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైందని డాక్టర్ మహబూబ్ అలీ తెలిపారు. ఉదయం నుండి వచ్చిన దాదాపు 200 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు, కొలెస్ట్రాల్ పరీక్షలు మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మహబూబ్ అలీ గారు వచ్చిన వారికిని అందరికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందచేసారు. అనంతరం డాక్టర్ మహబూబ్ అలీ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థులలో పరి ఒకరు ఆరోగ్యం గురించి శార్ధ వహించాలి అని తెలిపారు. షుగర్ పేషెంట్స్ మంచి ఆహారం , ప్రతి రోజు వ్యాయామాలు మరియు మందులు తీసుకుంటూ షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు.థైరాయిడ్ పేషెంట్స్ క్రమం తప్పకుండ మందులు తీసుకుంటూ పరీక్షా చేపించుకుంటూ థైరాయిడ్ వ్యాధిని అదుపులో అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మెడికల్ రేప్ లు మరియు మెడికేర్ హాస్పిటల్ సిబ్బంది నూర్ ,గౌతమి , అయేషా , యాస్మిన్, అంజనా తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యేతో చర్చ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించనున్న పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు అంశంపైస్థానిక ఎమ్మెల్యే డాక్టర్సుధీర్రెడ్డి తో ఆదివారం అందుకు సంబందించిన అధికారులు చర్చించారు. నిడిజువ్విలోని ఎమ్మెల్యే స్వగృహంలో వారు ఆయనను కలిసి కళాశాల నిర్మాణం, విద్యార్థులకు అవసరమైన వసతులపై వారు ఎమ్మెల్యేతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలమకూరు గ్రామ వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బదిలీ పొందిన ఉపాధ్యా యులకు సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఏపీయస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సప్పరపు రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక అక్షర పాఠశాల ప్రాంగణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖా ధికారిగా ప్రమోషన్ వచ్చినందున బదిలీ అయిన చాలామంది ఉపాధ్యాయులకు ఎల్పీసీ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. అంతే కాకుండా ఉన్నత పాఠశాలలో కొన్ని పోస్టులు అదనంగా రావడం వల్ల క్యాడర్ స్ట్రెంత్ సమస్యలు పరిష్కరించి జీతాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి, జిల్లా నాయకులు సలాం, శ్రీరాములు, సాగర్, డాక్టర్ వెంకటసుబ్బయ్య, బి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

ఆమ్ఆద్మీపార్టీలో సభ్యులు మార్పు

విశాలాంధ్ర-వేంపల్లె: ఆమ్ఆద్మీపార్టీ మండలకమిటీ సభ్యుల మార్పు చేసినట్లు ఆ పార్టీ జిల్లా కో ఆర్డినేటరు రహంతుల్లా, ఉపాధ్యక్షుడు దాదాపీర్లు తెలిపారు.ఆప్ వారు మాట్లాడుతూ కమిటీలో మండల అధ్యక్షుడిగామహమ్మద్ గౌస్, ఉపాధ్యక్షుడిగా హిదాయద్, మండల ప్రధాన సలహాదారులుగా పీరు బాషా. ట్రెజరర్ సమీర్. యూత్ వింగ్ అండ్ సోషల్ మీడియా ఇన్చార్జిగా సిరాజుద్దీన్ 13వ వార్డుబూత్ కమిటీ ఇంచార్జ్ గా బాబ్జిని నియమిస్తున్నట్టు తెలిపారు. వేంపల్లి మండల ప్రజల సమస్యలను తెరపైకి చేస్తూ పరిష్కరిస్తున్నటువంటి ఆమ్ఆద్మీ పార్టీని ప్రజలు ముఖ్యంగా యువత గుర్తించి ఆమ్ఆద్మీపార్టీ బలోపేతంనికి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

జన్మదిన సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నాగన్న ట్రస్ట్ సహకారంతో అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రము వంద రోజుల నుండి మంచినీరు, దాతల సహాయంతో 86 రోజులు మజ్జిగ పంపిణి చేసినట్లు అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు మిట్ట భాగ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం కడపకు చెందిన రాష్ట్ర అవోపా సలహాదారుడు ముచ్చర్ల వెంకటసుబ్బయ్య కుమారుడు కిషోర్ కుమార్(యూఎస్ఏ) పుట్టినరోజు సందర్భంగా 250మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మల్లిపెద్ది నాగేశ్వరరావు హాజరయ్యారు. దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, స్టేట్ జాయింట్ సెక్రటరీ పలుకూరి సుబ్రమణ్యం, మాకం నాగన్న ట్రస్ట్ ప్రెసిడెంట్, సెక్రటరి, ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ ఉపేంద్ర, మహిళా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే డ్రైనేజీ నీరు
పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రం పరిధిలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న రోడ్లపైనే డ్రైనేజీ వాటర్ అంతా రోడ్డుపైకి రావడంతో గ్రామస్థులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురౌతున్నారు. డ్రైనేజీ వాటర్ అంతా రోడ్లపైకి రావడంతో దుర్వాసన జిమ్ముతు చిన్నారులు, వృద్ధాప్యంలో ఉన్నవారు రోడ్లమీదికి రావాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నారు. వాహణదారులకు కూడ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ డ్రైనేజ్ వాటర్తో విశపురుగులు నీటిలో ఉండే కప్పల కొరకు విశ పురుగులు రోడ్లపై ఉండటంతో భయాందోళనకు గురౌతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాంపౌండ్ వాల్ ప్రక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నాయని, మురికినీరు తొలగించే విశయంలో అధికారులు నిర్లక్ష్యమే అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి, సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ
జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆదివారం స్థానిక సంగమేశ్వర దేవాలయం వద్ద జరిగిన సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ప్రజల ఆకాంక్ష అయిన ఉక్కుఫ్యాక్టరీని అధికారంలోకి వచ్చిన ఆరుమాసాల్లో శంఖుస్థాపన చేసి అనతికాలంలోనే పూర్తిచేసి లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలయినా ఇంతవరకూ ఎలాంటి పురోగతి సాధించలేదు. చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీ తిరిగి తెరిపించడానికి మూడు పర్యాయాలు మూడు కమిటీలు వచ్చి పరిశీలించి పోవడమే గాని పునఃప్రారంభించిన దాఖలాలు లేవు. పారిశ్రామిక కేంద్రాల పేరుతో కొప్పర్తి, కడప, కమలాపురం, పులివెందుల, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, జమ్మలమడుగులో రైతులనుండి సేకరించిన ఏపిఐఐసి పట్టమని పదివేలమందికి కూడా ఉపాధి, ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు నెలకొల్పకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. జిల్లా కేంద్రంలో రిమ్స్ పరిసర ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే ఆభూములు కూడా దారాదత్తం చేయబడ్డాయి. వేపారాలలో చేనేతలకోసం చేపట్టిన అపెరల్ పార్క్ ఆదిలోనే ఆగిపోయింది. వద్దిరాలలో ఏసిసి భూములు ఎందుకూ కాకుండా చేయబడ్డాయి. కడప జె. యం. జె కళాశాల వద్ద మహిళా డైరీ నిర్మాణానికి నోచుకోలేదు. కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వత విముక్తికి నీటిపారుదల ప్రాజక్టులు గాలేరు-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ, కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి పనులు నత్తనడకన సాగుతున్నాయి. గాలేరు-నగరి రెండోదశ పనులు గండికోట, మైలవరం, చిత్రావతి, పైడిపాలెం, వామికొండ, సర్వరాయసాగర్, బ్రహ్మం సాగర్, ఎస్.ఆర్. 1,2, ఎగువ, దిగువ సగిలేరు, బుగ్గవంక డ్యామ్లల్లో నీరు ఉన్నప్పటికీ పంటకాలువల నిర్మాణం పూర్తికాక నీళ్ళున్నా వినియోగించుకోలేని పరిస్థితి ఉన్నది. రైతులు అతివృష్టి, అనావృష్టితో నష్టపోతే పంటలభీమా, పెట్టుబడి రాయతీ పరిహారం అందించడం లో అధికారులు, స్థానిక నేతలు చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొడుతున్నారు. పంటల కొనుగోలులో భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు. జగనన్న కాలనీలల్లో రోడ్లు, కాలువలు, కరెంటు, నీళ్ళు కల్పించకుండానే పేదలకిచ్చిన స్థలాల్లో ఇంటి నిర్మానానికి కేంద్ర ప్రభుత్వ వాటా 1లక్ష 50వేలు, రాష్ట్ర ప్రభుత్వం 30వేలతో ప్రస్తుత ధరలతో ఏమాత్రం ఇంటి నిర్మాణం పూర్తికాక అనివార్యంగా అప్పులు చేసి అమ్ముకోవాల్సిన స్థితికి తీసుకువస్తున్నది. పేదలకు జానెడు జాగా ఇవ్వడానికి, దశాబ్దాలుగా నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్న ప్రభత్వం, విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, అసైన్డ్, దేవాదాయ, భూదాన, సోత్రియం, ఇనాం, వర్ఫ్ బోర్డు, జడ్. హెచ్.డి.సి భూములను డికెటి మాఫియా ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకుంటుంటే చోద్యం చూస్తున్నది. మైనింగ్, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. వేసవి ఆరంభంలోనే త్రాగునీటికి కటకటా అనాల్సి వస్తున్నది. దళిత వాడల్లో మౌళిక సదుపాయాల కల్పన లేదు. బడుగు, బలహీన వర్గాలపై దాడులు, వేదింపులు పెరుగుతున్నాయి. ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయి. దశాబ్దాలుగా అధికారం కొన్ని కుటుంబాలకే పరిమితమైంది అన్నారు. కడప జిల్లా సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఉద్యమాలకు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, ఎన్ వెంకట శివ, పి చంద్రశేఖర్, ఎన్ విజయలక్ష్మి, జీ వేణుగోపాల్, కేసీ బాదుల్ల, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర అభివృద్ధి టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యపడుతుందని జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మండల పరిధిలోని ఎ. కంబాలదిన్నె గ్రామంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ టీడీపీ నేతలు రంగస్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి,ఆచారి, గురువిరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ నేతలు భూపేష్ రెడ్డి, రమణ రెడ్డి, కొండయ్య, సూర్యాపేద్ది రాజు విలేఖరులతో మాట్లాడుతు రాష్ట్రములో అవినీతి పాలన కొనసాగుతుందని, అప్పులు పెరుగుతున్న అభివృద్ధి శూన్యం అని ఏద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు సీఎం కావాలని అన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం లో అభివృద్ధి ఏమాత్రం కనిపించడం లేదని ఆరోపణలు చేశారు. భూపేష్ తోనే జమ్మలమడుగు నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని కాబట్టి భూపేష్ రెడ్డి ని అధిక మేజరిటితో గెలిపించాలని టీడీపీ నేతలు రమణారెడ్డి,సూర్యాపేద్దిరాజు, పాపిరెడ్డి నియోజకవర్గం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నేతలు కొండయ్య యాదవ్, సూర్యపెద్దిరాజు, దన్నవాడ చిన్న పాపిరెడ్డి,రేగడిపల్లె వెంకట రామిరెడ్డి, నారాయణరెడ్డి,టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జాతరలో జనసేన నాయకులు అతికారి దినేష్

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వెలసిన శ్రీ మాతమ్మ తల్లినీ దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ మొదట ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు ఆయనకు ఆలయ మర్యాదలతో డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. లోకకళ్యాణార్థం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర విజయవంతంగా సాగుతున్న సందర్భంగా అదేవిధంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని డి,బి,ఎన్, పల్లి లోని శ్రీ సీతారాముల వారి, శ్రీ గంగమ్మ తల్లి, శ్రీ మాతమ్మ తల్లి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందడం జరిగింది. ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు ఆలయ విశిష్టతను వివరించి శాలువాతో సత్కరించడం జరిగింది. శ్రీ మాతమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీపలంకరణ, పందిరి, మైక్ సెట్ అతికారి దినేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం డి,బి,ఎన్ పల్లి లోని హరిజనవాడలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సాంబ నివాసంలో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో అందరితో కలసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలాటం హరికృష్ణ, పోలిశెట్టి శీను, గుగ్గిళ్ళ నాగార్జున, ఉగ్రణం హేమంత్, కోండలగారి రవి, సునీల్, పెంచలయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.

కొన్ని గ్రామాలలోకి అందని బ్రహ్మంసాగర్ నీరు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని బ్రహ్మం సాగ ర్ నీళ్ళు గ్రామాలకు అందే విధంగా గత కాంగ్రేస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖఋ్చచేసిప్రజలకు ఫ్లోరైడ్ నీళ్ళు లేకుండా రక్షిత మంచినీరు కొరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పైప్లైన్ వేసిన కొన్ని గ్రామాలలోకి జింకలనగర్, ప్రభునగర్, వీరనారాయణపురంతో పాటు తోట్లపల్లె, గొడ్లవీడు గ్రామాలకు కూడ నీరు అందకపోవడం అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువెల్లిన ప్రయోజనం లేదని ప్రజాప్రతి నిధులు, గ్రామస్థులు తెలిపారు. ఎన్నిసార్లు సమావేశాలలో తెలియజేస్తున్న అధికారులు మాత్రం సమావేశంలో మాట ఇస్తారు కాని మల్లి పట్టించుకోరన్నారు. ఇప్పటికైన అధికారులు బ్రహ్మంసాగర్ సురక్షిత మంచినీరు గ్రామాలలోకి అందేవిధంగా చూడాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రానున్న లోకసభ, శాసనసభ ఎన్నికల్లోగా కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా కడప జిల్లాలోని మండలాలు అలాగే కడప డివిజన్లలో మైనార్టీ విభాగపు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ ఖాన్, కడప నగర మైనార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ తెలిపారు. కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం మైనార్టీలను అలాగే ఇతర బలహీన వర్గాలను కూడా కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకుని తద్వారా పార్టీ మైనార్టీ కమిటీలు నియమించనున్నట్లు తెలిపారు. అందువల్ల ముస్లిం మైనార్టీలతో పాటుగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా చేపడుతున్న ఈ చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను దోపిడీ చేయడంతో పాటుగా వాటిని బిజెపి ప్రభుత్వం అమ్మేస్తోందన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో ,భారత దేశంలో అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎమ్ గారూ.. బ్రౌన్ లైబ్రరీకి నిధులు విడుదల చేయండి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కడప నగరంలోని బ్రౌన్ లైబ్రరీకి నిధులను విడుదల చేయా లని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ప్రభుత్వాని విజ్ఞప్తిచేశారు. వేంపల్లెలో ఆదివారం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ తెలగు భాషోద్ధారకుడు సర్ సిపి బ్రౌన్ పేరిట స్వర్గీయ జానమద్ది హనుమశాస్త్రి కృషితో కడప నగరంలో లైబ్రరీని ఏర్పాటు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ లైబ్రరీ జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు.ఎన్నో అమూల్యమైన గ్రంధాలు, పుస్తకాలు, తాళపత్ర గ్రంధాలు ఉన్నాయి. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, రీసెర్చి స్కాలర్లకు ఎంతో ఉపయోకరంగా ఉన్నాయని తెలిపారు. కానీ లైబ్రరీ లైబ్రరీ భవనం శిధిలావస్థకు చేరిందని, పాఠకులు కూర్చునేందుకు స్థలం కూడా తక్కువగా ఉందన్నారు. 2021 జులై 7వ తేదీన భూసేకరణ కోసం రూ.250కోట్లు, భవన నిర్మాణం కోసం రూ.3కోట్లు చొప్పున నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోనంబరు 94ను జారీచేసిందన్నారు. రెండేళ్లు గడుస్తున్నా పైసా నిధులు విడుదల కాలేదని ఆరోపించారు. రూ.6,87.40 000లు సవరించిన అంచనాలతో ఈ ఏడాది జూన్ 16వ తేదీన ప్రభుత్వం జీవోను జారీచేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లైబ్రరీకి నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు.

గండికోట నిర్వాసితుల గతి ఇంతేనా: జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం గండికోట వద్ద పెన్నానదిపై నిర్మించిన గండికోట ప్రాజెక్టు వల్ల నిర్వాసితులకు మూడేళ్లు గడుస్తున్నా పరిహారం చెల్లించకపోవడం, పునరావాసకాలనీ ఏర్పాటు కాకపోవడం శోచనీయమన్నారు. ఇంకా ప్రభుత్వ నిర్వాసితులకు రూ.454 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. అసౌకర్యాలతో కొన్ని పునరావాస కాలనీలు ఉన్నాయి. మౌళిక సదుపాయాలు పూర్తికావాలంటే ఇంకా రూ.25కోట్లు అవసరం ఉందన్నారు. చేసిన పనులకు రూ.3.5కోట్లు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వెంటనే రూ.518కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

మంచి స్నేహితుడిని కోల్పోయా
- సురేంద్ర మృతి పార్టీకి నష్టదాయకం
- సంతాపసభలో ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైద్యవృత్తిలో ఉన్న తనను రాజకీయ రంగం వైపు మళ్లేలా ప్రోత్సహించడంతో పాటు ఎల్లవేళలా తన వెన్నంటి ఉండి నడిపించిన సురేంద్రారెడ్డి అకస్మిక మరణం తనకు ఎంతో బాధను కలిగిస్తోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణంలో మాజీ ఎంపీటీసీ, వైసీపీ మండల ఇన్చార్జి మూలె సురేంద్రారెడ్డి సంతాపసభ జరిగింది. తొలుత సురేంద్ర చిత్రపటానికి పూలమలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సురేంద్ర తనకు అన్న అయినప్పటికీ మంచి స్నేహితులంగా కొనసాగామని గుర్తుచేశారు. తొలుత తాను వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో ఉన్న సమయంలో రాజకీయ రంగం ద్వారా మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని చెబుతూ తనను రాజకీయాల వైపు ప్రోత్సహించిన వ్యక్తి సురేంద్రేనని ఆయన ఉద్ఘాటించారు. మండల పార్టీ ఇన్ఛార్జిగా కార్యాలయంలో నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తనకు సహకరించారని గుర్తుకు తెచ్చుకున్నారు. సురేంద్ర మరణం పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని అన్నారు. తన తండ్రి మరణానంతరం అటు వ్యాపార,ఇటు రాజకీయ రంగాలలో బాసటగా నిలిచిన సురేంద్ర రుణం తాను ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. ఎమ్మెల్యే గద్గద స్వరంతో చమర్చిన కళ్లతో మాట్లాడుతున్నంత సేపు సంతాప సభకు హాజరైన వారు కూడా ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. సురేంద్ర భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలు మనందరి మదిలో గుర్తుంటాయని చెబుతూ ఇకపై కార్యాలయంలో తానే ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్, స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్రెడ్డితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్లోకి ప్రముఖ న్యాయవాది కర్నాటి భువన ఏకాదశి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : శనివారం సాయంత్రం కడప పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, ఏపీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్, జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ సమక్షంలో కడప నగరానికి చెందిన న్యాయవాది భువన ఏకాదశి రెడ్డి, కమలాపురం నియోజకవర్గానికి చెందిన వరప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, ద్వాదశి రెడ్డి, హిమవంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 5 వేలకు పైచేలకు ఓట్లు భువన ఏకాదశి రెడ్డి సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అండగా ఉంటుందని రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం యొక్క లోపాయికార, అవినీతిమయమైన, మతోగ్రవాధ పరిపాలన గురించి ప్రజలు తెలుసుకుంటున్నారని, అందుకే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

పేదలకు వడ్డీ రహిత రుణాల ద్వారా సహాయ చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సమాజంలో ప్రతి పేద వాడు బతకటానికి ఏదో విస్తృక విధంగా సహాయ సహకారాలు అందించ టం కోసం కడప నగరంలోని మట్టి పెద్దపులి వద్ద నూతనంగా అమానత్ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ పేరుమీద నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని ఇది ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకోవాలని ముఖ్యఅతిథి ఢిల్లీ నుండి వచ్చిన ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ అధ్యక్షులు మౌలాన ఖాలిద్ సైఫుల్లాహ్ రహ్మాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి కో ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేసి పేదలను బిక్షం ఎత్తే వారిగా కాకుండా స్వయం ఉపాధి సంపాదించుకునేలా వడ్డీ రహిత రుణాల ద్వారా సహాయ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ ఆబీదన్ హైదరాబాద్, జనాబ్ అర్షద్ అజ్మల్ డిల్లీ, జనాబ్ ముహమ్మద్ హుస్సేన్ డిల్లీ, జనాబ్ ఉస్మాన్ ఖాన్ డిల్లీ, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ జనాబ్ ఇస్హాక్ అలీ, సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ముక్తార్ అహ్మద్,అమీర్ బాబు టీడీపీ, నజీర్ అహ్మద్ కాంగ్రెస్,అఫ్సర్ ఖాన్, తదితర పురప్రముఖులు విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

అక్రమార్కులపై కొరడా
అక్రమణలు తొలగిస్తున్న ఏసీపీ మునిరత్నం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధి లో అక్రమార్కులపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం చర్యలు చేపట్టారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని సాయిబాబ గుడి 4వ లైన్లో కాంపౌండ్ వాల్ తొలగించే కార్యక్రమాన్ని ఏసీపీ మునితర్నం స్వయంగా దగ్గరుండి సిబ్బంది ద్వారా అక్రమణలు తొలగించారు. ఈ సంధర్భంగా ఏసీపీ మునిరత్నం మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమణలు తొలగిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో భవణ నిర్మాణాలు చేపట్టే యజమానులు తప్పనిసరిగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. అలా కానీ పక్షంలో మున్సిపల్ మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అక్రమణలు తొలగించేందుకు పోలీసుశాఖ సహకారం అందించడం ఎంతో హర్శనీయం అన్నారు. మున్సిపల్ మరియు రెవెన్యూ, పోలీసుశాఖ సహకారంతో అక్రమణలు తొలగించడమే కాకుండా పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు స్థాణిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్, వైస్చైర్మెన్ మరియు కౌన్సిల్లు ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమణల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిసిపై కఠిన చర్యలు తీసుకుంటాం...

విశాలాంధ్ర - వల్లూరు : మహిళ సంఘాలకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేసి అక్రమాలకు పాల్పడిన సిసి సునీత పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆనంద నాయక్ అన్నారు. మహిళ సంఘాలకు సంబంధించిన నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెలుబడ్డాయి అంతేకాకుండా కొంతమంది వివోఏలు డి ఆర్ డి ఏ పీడి తో పాటు జిల్లా కలెక్టర్ ను కలిసి అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకునేందుకు ఆదివారం పిడి ఆనంద్ నాయక్ వల్లూరు మండలం సమైక్యలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు . ఏ పీఎం శైలజాను అకౌంటెంట్ నాగరాజును విచారించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన సిసిని సస్పెండ్ చేస్తామని అన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు కోసం పోలీసు ఫిర్యాదు చేయాలని పిడి అధికారులను ఆదేశించారు అనంతరం పలువురు వివోఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. సమైక్యలో జరిగిన అక్రమాల గురించి ఆరా తీశారు. ఆయన వెంట ఏపిడి ప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జనరంజకంగా జగన్ పాలన: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జనరంజకంగా, ఆదర్శంగా, పారదర్శకంగా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు .ఆదివారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామంలో రెండవ రోజు జరిగిన గడప గడప కు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఉదయం 6 గంటలకే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నారవ పల్లె ,బలిజపల్లె, శిద్దారెడ్డి గారిపల్లె హరిజన వాడ, శిద్దారెడ్డిగారిపల్లె కొత్తపల్లె, అనుమపల్లె, గువ్వల హరిజన వాడ, పెద్దిరెడ్డి గారిపల్లె, పోల్ రెడ్డి గారిపల్లె, కొత్త వడ్డెపల్లె లలో గడప గడప కు శ్రీకాంత్ రెడ్డి పర్యటిం చారు. ఇంటింటా ప్రజలుతో మమేకమయ్యా రు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిం చారు. ప్రజా సమస్యలపై ఆరా తీసి వాటి

పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికిన కొత్త వడ్డెపల్లె వాసులు: కొత్త వడ్డేపల్లెలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు లభించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి,డా సత్యనారాయణ రెడ్డి, మండల బిసినేత పల్లపు రమేష్, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మదనపల్లె పరిశీలకులు హబీ బుల్లా ఖాన్, సర్పంచ్ బండి నాగమణి ,ఎంపిటిసి బోరెడ్డి నాగసుబ్బమ్మ, నారాయణరెడ్డి, ఎం పిడిఓ మల్ రెడ్డి, తహశీల్దార్ ప్రేమ్ కుమార్, వెంకట్రా మిరెడ్డి, రఘునాథ రెడ్డి,బిసి సెల్ విజయ భాస్కర్, సీఎల్ నరసిం హులు,నాగేశ్వర రావు, శంకరయ్య, మాజీ సర్పంచ్ హరి,శ్యామత్, నాగరాజు, రాచ య్య, రాజేశ్వర, సాయి రామ్ , హరినాధ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మురెడ్డి,జనార్ధన రెడ్డి,అమరనాథ రెడ్డి,యర్రపు రెడ్డి సహదేవ రెడ్డి, రెడ్డెయ్య, శివ,పోల్ రెడ్డి సహదేవ రెడ్డి, దివాన్, తిరుపాల్ నాయు డు, వెంకట్రామిరెడ్డి, వెంకట స్వామి మస్తాన్ పాల్గొన్నారు.

ఆయన పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర- గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయ పునర్నిర్మాణమునకు బెంగుళూరు వాస్తవ్యులు శ్రీనివాస రెడ్డి, శివారెడ్డి సోదరులు రూ.50,116/లు .విరాళంగా అందించారు. ఆలయ సాంప్రదాయ ప్రకా రం దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారి శేష వస్త్రమును ఇచ్చి అర్చకులు ఆశీర్వాదము అందజేశారు. ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు జమ చేయబడును.ఆలయ అభివృద్ధికి సహకరి స్తున్న దాతలకు ఈవో మంజుల ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన ఆగాముద్దీన్

విశాలాంధ్ర -గుర్రంకొండ :ప్యానల్ స్పీకర్ ఎంపీ మిథున్ రెడ్డినీ రాష్ట్ర వైఎస్ఆర్సిపి సెక్రెటరీ కేఎస్ ఆగా ముద్దీన్ తిరుపతిలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ అభి వృద్ధి పై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో వాల్మీకిపురం సందానిభాష రెడ్డి బాష ఉన్నారు.

ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన నల్ల గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆషాఢమాసం, ఆదివారం దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సప్తమి తిథి సంగమమైన ఆదివారం నల్లగంగమ్మ తల్లిని భక్తులు పెద్దఎత్తున దర్శిం చుకున్నారు.నేడు భానుసప్తమి కావడంతో నవగ్రహాలకు అధినేత అయిన సూర్య భగవానుడుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు గావిం చారు. కోరిన కోర్కెలు తీలిన భక్తులు అమ్మవారికి బోనా లు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.

పాము కాటు - భయం వద్దు, ఆసుపత్రికి రండి: డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పాము కాటు వాస్తవమని తెలిసిన తక్షణం దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స సురక్షిత మని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపుల, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, "పాము కాటు చేటు" అంశముపై మండల ప్రజలకు సాదారణ మెలకువలు తెలియజేశారు. పాము కాటు వేసిన శరీర భాగానికి, 5 సె:మీ, పైన తాడు సహాయ ముతో కొద్దిపాటి బిగుసుగా కట్టి (విషం పైకి ప్రాకా కుండ) ,బాధితున్ని కదపకుండా, సహాయకులు బడితు డికి ధైర్యం చెబుతూ, ఆఘమేఘాలపైన, దగ్గర్లోని ప్రభు త్వ ఆసుపత్రిలో,పాము విషం విరుగుడుకి "యాంటీ స్నేక్ సీరమ్ ఇంజక్షన్ ను బాధితుడికి ఇవ్వాల్సి ఉం టుం దని, ఈ ఇంజెక్షన్ అన్ని ప్రభుత్వా ఆసుపత్రుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపారు. జూన్ సెప్టెంబర్ నెల మధ్య వ్యవసాయ పనులు కాలంలో పాము కాట్లు అధికమని, దయతో గమనించి మెలకువలు పాటిస్తూ పాము కాటు కు గురికాకుండా తమను తాము రక్షించుకోవాలని డాక్టర్ రమేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య పాల్గొన్నారు.

రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి

గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: వర్షాలు కురిపించి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ మండలంలోని శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామా పురం మండలం గంగనేరు రాచపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి గంగమ్మ దేవతకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పూజాది కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయ ప్రత్యేక అధికారి రవీం దర్ రాజు, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి, ఆల య పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్లు, అమ్మవారి దర్శ నాన్ని కల్పించి మోహన్ రెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వ హింపచేసి తీర్థప్రసాదాలను అందజేశారు.దుశ్శాలు వాలతో మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆదివా రం కావడంతో ఆలయం కు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూ లైన్ ల ద్వారా సిబ్బంది అమ్మవారి దర్శనాన్ని కల్పింప చేశారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించా రు. ఈ కార్యక్రమంలో రామాపురం ఏపీఓ సురేంద్ర నాథ్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఆదినారాయణరెడ్డి, చిన్నరెడ్డి, పోస్ట్ రాజు, శంకర్ రెడ్డి,కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ. 50 లక్షల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం?

అధికారుల హెచ్చరిక బోర్డు మాయం

విశాలాంధ్ర-నందలూరు :: ప్రభుత్వ భూములు ఎక్కడ కనబడ్డా అవి అన్యాక్రాంతమ వుతున్న ఘటనలు మండలంలో ఎన్నో. ఇటీవల జాతీయ రహదారికి వంద మీటర్ల దూరంలో లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమి కాజేసేందుకు కొందరు రంగం సిద్ధం చేయ డంతో అది పత్రికల ద్వారా బట్టబయలైన విషయం విదితమే. నాగిరెడ్డిపల్లె పంచాయితీ లోని 586/3 సర్వే నెంబరులో 6 సెంట్ల భూమి ప్రభుత్వ స్థలం వుండగా కబ్జాదారుల కన్ను ఇపుడు దానిపై పడింది. ఎటువంటి సౌకర్యాలు లేని నందలూరు మండలంలో రియల్ ఎస్టేటర్ల

పుణ్యమా అని సెంటు భూమి ధర 10 లక్షల నుండి 15 లక్షల రూపాయల వరకు పలుకుతూ వుండగా, ఎలాగైనా సదరు ఆరు సెంట్ల భూమిని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నాలు మొదలెట్టగా అవి విఫలమయ్యాయి. దాదాపుగా ఈ 6 సెంట్ల భూమి 50 లక్షల నుండి 70 లక్షల వరకు ధర పలుకుతుంది. ఈ సదరు భూమి పక్కనే వున్న పట్టా భూమి యజమాని వారి స్థలంలో కలుపుకునేందుకు నిర్మాణాలు కూడా చేపట్టడం జరిగింది. అయితే పది రోజుల క్రితం రెవెన్యూ అధికారులు 6 సెంట్ల భూమిలో ఆక్రమ కట్టడాలు నిర్మించిన నాలుగు పిల్లర్లను తొలగించి రెవెన్యూకు చెందిన భూమి అని హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవానికి ఇంకా రెండు పిల్లర్లను తొలగించలేదని ప్రచారమూ జోరుగా సాగుతోంది. అయితే మూడు రోజుల క్రితం ఆ హెచ్చరిక బోర్డు మాయమైంది. అధికారులు బోర్డును ఏర్పాటు చేస్తే మాయమైపోవడం ఏమిటని మండల ప్రజలు ఆశ్చర్యకితులవుతున్నారు. దీనితో ఆరు సెంట్ల భూమి అన్యాక్రాంతం అయిపోయినట్లేనా అని విస్మయం చెందుతున్నారు. దీనిపై మండల తాహసీల్దారుని వివరణ కోరగా వెంటనే వేరొక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తామని, ఎవరైనా ప్రభుత్వ భూము లపై ఎటువంటి అనుమతులు లేకుండా కట్టడాలు కట్టినా, కబ్జాలకు పాల్పడినా కఠినమైన చర్యలు వుంటాయని హెచ్చరించారు. ఏదిఏమైనప్పటికీ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు మాయమైపోవడం మండలంలో హాట్ టాపిక్‌గా మారగా ఇది కబ్జాదారుల పనా లేక ఇంకెవరైనా చేశారా అన్నది తెలియాల్సి వుంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడేందుకు కృషి చేయాలని మండల ప్రజలు వాపోతున్నారు.

అర్హులను గుర్తించడమే జగనన్న సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ పథకాలు అందని అర్హులను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందిం చడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని జేసిఎస్

అధికారి దివాకర్ నాయక్, కన్వీనర్ ఎస్.కె ఖాదర్ మొహిద్దీన్ పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని గోపన పల్లె,ఎగువగొట్టివీడు గ్రామాల్లో జగనన్న సురక్ష పథకంపై సచివాలయ కన్వీనర్ లు,గృహసారథులు, వాలంటీర్లతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కారణంతోనైనా ప్రభుత్వ పథకాలు అందని అర్హులు వుంటే వారిని గుర్తించేలా ఇంటింటినీ జల్లెడపట్టి సంక్షేమ ఫలాలు అందివ్వడం జరుగుతుం దన్నారు.అందులో భాగంగా జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఫోన్ నంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లను సర్వీసు రుసుము లేకుండా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్ లు కేశవరెడ్డి,మల్లికార్జున నాయుడు,ఎంపిటిసి చిన్నపరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి గ్రంథాల వితరణ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లెకు చెందిన పీ.వీ. ప్రసాద్, విజయ్ కుమారి దంపతులు చందమామ సీరి యల్లు ,ఇతర వార పత్రికలకు

చెందిన అరుదైన సీరియల్లు సేకరించి అన్నింటినీ బైండింగ్ చేయించి మదనపల్లె శాఖ గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈసందర్భంగా ప్రసాద్, విజయకుమారికి వసంత కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కృష్ణమూర్తి, సామాజిక వేత్త డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, వై స్వా మి రెడ్డి, రచయిత కొడవటి ప్రభాకర్, అమరనాథ రెడ్డి. ఉపాధ్యాయుడు కే. కృష్ణారెడ్డి, ఎం శ్రీధర్, ఎల్. నారాయణరెడ్డి, కె. రాజారెడ్డి, జి. నారాయణ మొదలైన వారు హాజరై శివప్రసాద్ దంపతులను అభినందిం చారు. గ్రంథాలయ ఉద్యోగులు ప్రమీల , జయమ్మ కార్యక్రమానికి సహకారం అందించారు.

పీలేరులో పొట్టేళ్లకు భలే గిరాకీ

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 29న ముస్లిం సోదరుల పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో పొట్టేళ్లకు భలే గిరాకీ పెరిగింది. ఆదివారం కావడంతో పీలేరు నియోజకవర్గం నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి మరియు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా పొట్టేళ్ల కోసం మార్కెట్ యార్డ్ కు వ్యాపా రస్తులు అధిక సంఖలో విచ్చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ ఇవ్వడానికి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో మార్కెట్ యార్డ్ కు రావడంతో పొట్టేళ్లకు ఆకాశాన్ని అంటే విధంగా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.కేవలం 35 నుంచి 40 కేజీల మధ్య ఉన్న పొట్టేలుకు ఒక్కసారిగా 90 వేలకు గిరాకీ పెరిగింది. అయినా పోటీపడి వ్యాపారస్తులు పొట్టేళ్లను కొనడం కోసమెరుపు.

విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలకు షాక్

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి 4 సంవత్సరాల కాలం లో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు షాక్ ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ దుశ్చర్యను సిపిఐ సిపిఎం నాయకులు కోరారు. ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పైన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, సిపిఐ సిపిఎం నియోజకవర్గ కార్యదర్శులు ఎం శివరామకృష్ణదేవరా సి రవికుమార్ లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని చెప్పి అధికారంలో చేపట్టినటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల కాలంలో 8సార్లు కరెంటు చార్జీలో పెంచడంతోపాటు ఏడు రకాల విద్యుత్ చార్జీలో దొడ్డిదారిలో ప్రజల పైన భారాల మోపుతున్నారని, ఈ కరెంటు చార్జీల పెంచడంతో కార్పొరేటర్ రంగాల వారికి ప్రజా సొమ్మును దోచుపెడుతున్నారన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలతో సంక్షేమ పథకాలు కూడా తీసివేయడానికి కుట్ర చేస్తున్నారని ఇప్పటికీ అనేకమంది సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ఇప్పుడు పెరిగే విద్యుత్ ఛార్జీల వాళ్ళ ఏ ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందకుండా పోతాయన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు చేస్తున్నటువంటి పోరాటాలకు అన్ని రాజకీయ పార్టీలు మేధావులు ప్రజా సంఘాలు కుల సంఘాలు వ్యాపారవేత్తలు విద్యావేత్తలు కలిసి వచ్చి పెంచిన విద్యుత్ ఛార్జీలో పలు రకాల చార్జీలను ఉపసంహరించుకు నేంతవరకు పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కాటంశెట్టి వెంకటయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర- మదనపల్లి: పర్యావరణ పరిరక్షణలో ప్రతి విద్యార్థీ మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలని ఏఐసిటిఈ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సీతారం సూచిం చారు. ఈ సందర్భంగా కళాశాల

ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. ప్రతి సంవత్సరం జూన్ 5 వ తేదీన మనం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను జరుపుకుంటారని, ఆ ఒక్క రోజు మాత్రమే పర్యావరణం గురుంచి ఆలోచించడం కాదని, ప్రతి ఒక్క విద్యార్థి ఒకొక్క మొక్క నాటాలన్నారు. సోమవారం రోజున ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏ.ఐ.సి.టి.ఈ), న్యూ ఢిల్లీ తరుపున ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ఒక మొక్కను నాటాలని ప్రతి పాదన చేస్తున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్ టీ జి రవికుమార్, యెన్.సి.సి విద్యార్థులు, లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పెనగలూరు మండల కేంద్రంలో ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి జిల్లా అందుత్వ నివారణ సంస్థ అన్నమయ్య జిల్లా సంయు క్తంగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాదిమందికి ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రూపానందరెడ్డి మాట్లాడుతూ దూరదృష్టి లోపం ఉన్న వారికి కంటి చూపు కల్పించడమే ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వేలాది మందికి కంటి చూపు కల్పించామన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఫౌండేషన్ ద్వారానే అన్ని ఖర్చులు భరించి వెలుగు నింపామన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ముద్దా బాబుల్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఎల్వీ మోహన్ రెడ్డి, వెంగల్ రెడ్డి, నాగేంద్ర, చక్రపాణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, శ్రీవేంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ముక్కా రూపానందరెడ్డి అనుచరవర్గం పాల్గొని విలువైన సేవలు అందించారు.

32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయ చోటి పట్టణ పరిధి లోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహా యంగా వచ్చిన వారికి సత్య సాయి సేవా సమితి సభ్యులు యాదాల పద్మావతి, కేపీఎల్ సంతోషి కుమారి, ఉషాకుమారిలు బ్రెడ్లు,పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ ఆధ్వర్యంలో రాచవీడు లయన్స్ క్లబ్ సభ్యులు సత్యసాయి సేవా సమితి సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాష,కంటి వైద్యులు సురేష్ బాబు,మహాలక్ష్మి, భార్గవి,ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపూరమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : ఏపూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం సమీపంలో నిర్మించిన ఏపూరమ్మ ఆల యంలో ఆదివారం చేన్నంశెట్టిపల్లికీ చెందిన రామాంజులు కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

మారుతున్న రాజంపేట రాజకీయం

- సత్ఫలితాలిస్తున్న చమర్తి సేవా కార్యక్రమాలు
- పల్లె నుంచి పూర్వ వైభోగం కోసం కృషి
- నారా లోకేష్ పర్యటనతో మారుతున్న ప్రజానాడి
- వ్యతిరేక ప్రచారంలో వ్యూహాత్మక కౌంటర్లు
- తిరుగులేని నాయకుడిగా ప్రజల్లో చెరగని ముద్ర

విశాలాంధ్ర -రాజంపేట : పేరులోనే రాజసం.. రాష్ట్ర రాజకీయాలను శాసించే రాజంపేటలో టిడిపి పూర్వ వైభోగం సాధించనుందా.. అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ సైనికుడిలా నిలబడే ధీరుడు చమర్తి. విజయం, ఓటమి ఏదైనా సంతోషంగా స్వీకరించే భావం ఆయనది.అందుకే రాజంపేటలో అధికార వైసిపి ఎన్ని అడ్డంకులు పెట్టినా ఎదుర్కొని నిలబడి.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది చంద్రన్న ప్రభుత్వమే అంటూ కార్య కర్తల్లో జోష్ నింపుతున్నారు. నియోజకవర్గంలో చమర్తి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో నిరుపేద కుటుంబా లకు బాసటగా నిలిచాయి. నియోజకవర్గం లోనే ఉంటూ కార్యకర్తలను నిత్యం కలిసి మనోధైర్యం కల్పిస్తున్నారు.రాజంపేట నియోజకవర్గంలో ఏ కార్యక్రమమైనా కార్యకర్తలతో కలిసి ముం దుండి నడిపించడం ఆయన నైజం. అన్ని వర్గాల వారిని ఆప్యా యంగా ఆదరిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.

రాజంపేట నియోజకవర్గంలో టిడిపి సీనియర్ నేత, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు చేస్తున్న సేవా కార్యక్రమాలకు అనూహ్య స్పందన వస్తుండడంతో మళ్లీ రాజంపేటలో టిడిపికి పూర్వ వైభోగం రానుందన్న సంకేతాలు వ్యక్తమవుతున్నట్లు పార్టీ అంచనాలు వేస్తోంది. 2019లో ఓటమిని చవిచూసిన తెలుగుదేశం పార్టీ మళ్లీ చరిష్మాను పెంచుకునే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను చేపట్టింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే తమ లోపాలను సరి చేసుకుంటూ అనేక ప్రజా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు దగ్గరవుతుంది. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లి వారి నుంచి సానుకూల పవనాలను చేజిక్కించుకుంటుంది.ఈ నేపథ్యంలోనే జిల్లా వ్యాప్తంగా టిడిపి ఇచ్చిన అనేక కార్యక్రమాలకు రాజంపేట వేదికగా మారుతోందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న ప్రణాళికల వల్ల ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. అధికార పార్టీ ఎన్ని వేధిం పులకు గురిచేసినా చమర్తి భరోసా ఇస్తున్న క్రమంలో కార్యరం గంలోకి దూసుకుపోతున్నారు. ఎప్పుడు నియోజకవర్గంలోనే ఉంటూ ప్రతి మండలంలో కార్యకర్తలను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న చమర్తి పార్టీ పూర్వ వైభోగం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రత్యర్థి పార్టీ చేస్తున్న విమర్శలకు వ్యూహాత్మకంగా కౌంటర్లు వేస్తున్నారు.

లోకేష్ పర్యటనతో మారుతున్న ప్రజానాడి:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర నియోజకవర్గ కేంద్రంలోని సిద్దవటం మండలంలో రెండు రోజులు పాటు అట్టహాసంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ పాదయాత్రకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. టిడిపి ముఖ్య నాయకులతోపాటు చమర్తి జగన్మోహన్ రాజు లోకేష్ పర్యటనలో పాల్గొని విజయవంతం కావడానికి ప్రముఖ పాత్ర పోషించారు. అధికార పార్టీ వైసీపీ నేతలపై లోకేష్ చేసిన వ్యాఖ్యలతో టిడిపి శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం వచ్చింది.

అధినేత ఆదేశంతో ప్రజల్లోకి జగన్ రాజు:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు నియోజకవర్గ కేంద్రంలోని అన్ని మండలాలలో సుడిగాలి పర్యటన సాగిస్తున్నారు. నిత్యం ప్రజలతో, కార్యకర్తలతో మమేకమవుతు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. అధినేత ఆదేశిస్తే రాజంపేట అసెంబ్లీ నుండి పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నట్లు పార్టీ శ్రేణులు కూడా పేర్కొంటున్నారు.

సర్వేలోనూ ఆయనే ముందంజ:

రాజంపేట నియోజకవర్గ కేంద్రం నుండి టిడిపి తరఫున అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న రేసులో తెరమీద ఇద్దరు.. తెర వెనక ఒకరు టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే గెలుపు గుర్రాలను ఎంపిక చేసే రాబిన్ శర్మ టీమ్ సర్వేలలో కూడా చమర్తి ముందంజలో ఉన్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. అధినేత చంద్రబాబు నాయుడు కూడా సర్వేలను ఆధారంగా తీసుకొని నియోజకవర్గంలో ప్రజల ఆదరణ పొందుతున్న నాయకుడి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అధినేత ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట కోసం, గెలుపు కోసం కార్యదీక్షకుడిలా చిమర్తి జగన్మోహన్ రాజు పనిచేస్తున్నారని చెప్పడంలో సందేహం లేదు.

ఏఎన్ఎమ్స్ సమస్యలు పరిష్కారానికి 27న ధర్నా

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్స్ (హెల్త్ సెక్రెటరీస్) న్యాయమైన సమస్యలు పరిష్కారానికై జూన్ 27వ తేదీన మంగళవారం జిల్లా డీఎంహెచ్ఓ కార్యాల యం వద్ద ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో ఏఎన్ఎమ్స్ వందలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేడ్ -3 గా ఏఎన్ఎమ్స్ ను గ్రేట్ -2 గా మార్చాలని ఆన్ లైన్ యాపులు తగ్గించి పనిభారం తగ్గించాలని కోరారు. ఫీల్డ్ వర్క్ సర్వేలు చేస్తూ రోజుకు మూడు పూటలు బయో మెట్రిక్ వేయడానికి ఏఎన్ఎమ్స్ కు ఇబ్బంది గా ఉందని గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ కు బయో మెట్రిక్ మినహాయింపు ఇవ్వాలని కోరారు.జిల్లాలో కొంత మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు ఏఎన్ఎమ్స్ ను చులకనగా మాట్లాడుతూ అన్ని రకాల డ్యూటీలు సర్వేలు చేస్తున్న మెమో లు జారీ చేస్తూ సమాధానం చెప్పాలని ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎంఎల్హెచ్పీలు చేయాల్సిన పనులు ఏఎన్ఎమ్స్ దగ్గర బలవంతంగా చేయిస్తున్నారని ఇదేంటనీ ప్రశ్నించిన ఏఎన్ఎమ్స్ ను పర్సనల్ గా టార్గెట్ చేస్తూ మెడికల్ ఆఫీసర్లు ఇబ్బందులు పెడుతున్నారని, గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనిఫాం ఇవ్వాలని,మ్యూచువల్ బదిలీలు కాకుండా సాధారణ బదిలీలు చేపట్టాలని కోరారు. సమస్యలు చెప్పుకోవడానికి డీఎంహెచ్ఓ కార్యాలయం కు వచ్చే గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ ను మెడికల్ ఆఫీసర్లు ఇబ్బందులు పెడితే ప్రతిఘటన తప్పదని సాంబశివ హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా కృషి చేయాలి

- ఎంఈఓ 2 లకు సూచించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా కృషి చేయాలని నూతన ఎంఈఓ 2 లకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచిం చారు. ఆదివారం ఎంఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డిని రాయచోటి నియోజక వర్గం లోని అన్ని మండలాలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు నాయుడు (చిన్నమండెం),వెంకటశివారెడ్డి (రాయ చో టీ), వెంకట సుబ్బయ్య (లక్కిరెడ్డి పల్లె), డి శ్రీనివాసులు (సంబే పల్లె), వి శ్రీనివాసులు (గాలివీడు), జయచంద్ర (రామాపురం) ఎంఈఓ 2 లు గౌరవ ప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలు ఉండాలని, కొత్తగా ఎంఈఓ2 పోస్టును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు అడ్మినిస్ట్రేషన్, మానిటరింగ్ చేయడం ఇద్దరు ఎంఈఓలకు సులువుగా ఉంటుందని, పనిభారం తగ్గడంతో ప్రశాంతంగా పాఠశాలలను పర్యవేక్షించి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చ వచ్చునన్నారు.పాఠశాలలను తరచూ సందర్శిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని , నాడు నేడు పనులలో వేగం పెంచాలని సూచించారు.

ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి: డిఎస్పీ

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 29న జరగనున్న బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా వెల్లడించారు. ఆదివారం స్థానిక పీలేరు అర్బన్ సిఐ కార్యాలయంలో హిందూ, ముస్లిం సోదరుల ఐకమత్య భావన పేరిట సమావేశాన్ని పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మహబూబ్ బాషా మాట్లాడుతూ పీలేరు ప్రాంతంలో హిందూ, ముస్లిం సోదరుల కలయిక అమోఘమని హిందూ పండుగలు వచ్చిన ముస్లిం పండగలు వచ్చిన ఐకమత్యంగా ఒకరినొకరు పండుగలు పరస్పరం జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. నిబంధనల ప్రకారం గోవులను ప్రతి ఒక్కరు ఆచరించి పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయితే పండగలు అనిన తర్వాత వారి వారి సాంప్రదాయాల ప్రకారం జరుగుతుంటాయని ఈ నేపథ్యంలో గోవులను సంరక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన హిందూ ముస్లిం సోదరులకు తెలియజేశారు.అదేవిధంగా పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా మాట్లాడుతూ పీలరు చరిత్రలో ఎప్పుడు గాని ముస్లిం,హిందూ సోదరులు అనే తారతమ్యం లేకుండా సంయుక్తంగా కలిసి మెలిసి ఉంటామని ఆయన పేర్కొన్నారు. అలాగే ముస్లిం ముత్తవల్లిలు, మత పెద్దలు విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హిందూ సోదరులు మాట్లాడుతూ హిందూ ముస్లింల కలయిక రాష్ట్రంలోనే పీలేరులో కలిసిమెలిసి ఉండే విధానం ఎక్కడా లేదని వారందరూ సంయుక్తంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీలరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి తో పాటు పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, న్యాయవాది సౌకతలి, గడి భాష,మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం సుండుపల్లి రోడ్ కుమ్మరమిట్ట అమీర్ ఫంక్షన్ హాల్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న అన్నమయ్య కార్పెంటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం పిలుపు మేరకు ఆదివారం మొదటి సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు జిలాన్ బాషా, ఉపాధ్యక్షుడు మోహన చారి,కార్యదర్శి రమణ, కోశాధికారులు 1 మహమ్మద్ హుస్సేన్ 2 అహ్మద్, జాయింట్ సెక్రెటరీ వీరనాగయ్య కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్ బాబు మాట్లాడుతూ అన్నమయ్య కార్పెంటర్ అసోసియేషన్ వారికి ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా నాకు తెలియజేస్తే తాను అందుబాటులో ఉండి మీ సమస్య లను పరిష్కరిస్తానని, మీ వ్యక్తిగత సమస్యలైనా మీకు ఎలాంటి సమస్య వచ్చినా ఇంటి పట్టాలు కానివ్వండి, ఇండ్లు కానివ్వండి, ఈ అసోసియేషన్ కార్యాలయంకు స్థలం అడిగారు.. రాబోయే రోజుల్లో అది కూడా సమకూరుస్తానని తెలిపారు. ఒక కార్పెంటర్ పని చేస్తుండగా కటింగ్ మిషన్ వల్ల చెయ్యి వేలు తెగడం ఆపరేషన్ చేయాలని డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుందని విషయం తెలిపారు. దానికి ప్రసాద్ బాబు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపా యలు ఇస్తానని చెప్పారు. కార్పెంటర్లు అందరికీ ప్రసాద్ బాబు చేతుల మీదుగా ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్పెంటర్ అసోసియేషన్ వారు ప్రసాద్ బాబుకి ఘనస్వాగతం పలికి పూల మాల వేసి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో బాబ్జీ, ఇబ్రహీం, ఖాదర్ వలీ, రసూ ల్, ముబారక్, బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, కెసి ప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఎల్సితో చర్చలు సఫలం: ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏపీఎండిసిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగంపేట ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏ ఎల్ సి హైదరాబాద్ వారితో సుదీర్ఘంగా చర్చించిన చర్చలు సఫలం అయ్యాయని ఎపిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి పేర్కొన్నారు. ఆదివారం ఏపిఎండిసి ప్రాంగణంలో వడ్డి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని, పని చేయు ప్రదేశాన్ని బట్టి డిసిగ్నేషన్ ఇవ్వాలని, డిసిగ్నేషన్ ఇచ్చిన వారికి బేసిక్ ఇవ్వాలని యాజమాన్యం దృష్టికి తీసుకుపోగా స్పందించిన యాజమాన్యం వారు గ్రీవెన్స్ కమిటీ వేశామని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.చనిపోయిన ట్రైనీ, అవుట్సోర్సింగ్ కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వాలని ఎపిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ పోరాడితే ట్రైనీ కార్మికులకు 16 మే 2018 నుండి, అవుట్సోర్సింగ్ కార్మికులకు 28 ఆగస్టు 2021 తేదీ నుండి చెల్లించారన్నారు.చనిపోయిన అవుట్సోర్సింగ్, ట్రైనింగ్ కుటుంబాలకు ఉద్యోగం ఇస్తామన్నారు.హైదరాబాద్ నుండి విజయవాడ హెడ్ ఆఫీసు కు వచ్చిన ఉద్యోగులకు ఎపి ప్రభుత్వం 2017 జూన్ నెల నుండి హెచ్ ఆర్ ఎ 6000 రూపాయలు ప్రకటించారు కానీ సంస్థ నందు 2020 డిసెంబర్ నుండి మాత్రమే హెచ్ ఆర్ ఎ ఇచ్చారన్నారు.జూన్ 2017 నుండి 2020 నవంబర్ వరకు హెచ్ ఆర్ ఎ, అరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేయగా పరిశీలించి న్యాయం చేస్తామన్నారు.రెగ్యులర్, అవుట్సోర్సింగ్, ట్రైనింగ్ కార్మికులకు సంబంధించి మెడిక్లైమ్ 5 లక్షల రూపాయలు,ఒపి 20,000 ఇవ్వాలని అడగగా రెన్యువల్ చేసే సమయంలో పరిశీలిస్తామన్నారు.ప్రమోషన్లు తొలగించిన అవుట్సోర్సింగ్ కార్మికులకు సంబంధించి ఫెయిల్యూర్ రిపోర్టు ఇవ్వాలని అడిగామన్నారు.పని చేయు కార్మికులకు సంస్థ లాభాలలో 1 శాతం ప్రాఫిట్ షేర్ ఇవ్వాలన్నారు.ప్రాఫిట్ షేర్ కు సీలింగ్ లేకుండా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.సిజెఐటి ద్వారా అవార్డు పొందిన ట్రైనీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశామన్నారు.కోర్టులో కేసు ఉన్నందువల్ల అ విషయాలను ప్రస్తావించ వద్దన్నారు.ఈ సమావేశంలో గురపాల దినేష్, తుమ్మల వినోద్, కృష్ణచైతన్య, మణికంఠ,వడ్డి విజయకృష్ణ,మద్దెల నాగార్జున,బాలు,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో రోజురోజుకీ విద్యారంగ సమస్యలు పెరిగిపోతున్నాయని,విద్యార్థుల సమస్యల కోసం పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ ఐ ఎస్ బి) ఉద్యమాలు తీవ్రతరం చేస్తుందని అఖిలభారత విద్యార్థి బ్లాక్ జిల్లా అధ్యక్షుడు కాలేషా తెలిపారు. ఏఐఎస్బి 1951 జూన్ 25 నాడు సోషలిజం, శాంతి,అభ్యుదయం నినాదంతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించారని, నేటికీ 72 వసంతాలు పూర్తిచేసుకుని 73వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక కార్యాలయంలో జెండా ఎగరేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని, నరేంద్ర మోడీ విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీక రణ, కాషాయీకరణ పేరుతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థ లను ప్రైవేట్ యూనివర్సిటీలకు దాసోహమై ప్రభుత్వ విద్య ను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతోదేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో టీచర్ల అధ్యాపకుల కొరత వల్ల ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గుతుందని ఆయన వాపోయారు. అధికారంలోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగులకు హామీ ఇస్తూ ప్రతి ఏటా జనవరిలో డీఎస్సీ నిర్వహించి టీచర్ల కొరత తీరుస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు డీఎస్సీ నిర్వహించ పోవడం సిగ్గుచేటని వారు వాడు దుయ్యపట్టారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు చైతన్య నారాయణ రవీంద్ర భారతి భాష్యం లాంటి విద్యా సంస్థలు ఈ టెక్నో, ఒలంపియాడ్,కాన్సెప్ట్, ఐ ఐ టి ఫౌండేషన్ పేరుతో తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కూడా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం కై కృషి చేయకపోతే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు సమీర్ కృష్ణారెడ్డి అజమతుల్లా, హరి పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సన్నిధిలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్ల గంగమ్మ తల్లిని ఆదివారం జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజా రులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరిం చారు. మల్లూరు కొత్తపల్లె ఎంపిటిసి శ్యామ్ ఇచ్చిన విందుకు హాజరయ్యారు.మాజీ ఎంపీపీ పోలు సబ్బారెడ్డి, ఎంపీపీ రమేష్ చిన్నమండెం సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,కొత్తపల్లి సర్పంచు లక్ష్మీ రెడ్డి,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, చిన్నమండెం మండలం ఎంపీటీసీలు,సర్పంచులు వైసీపీ కార్యకర్తలు,సంబేపల్లె మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

ఒడ్డెరలకు రాజకీయ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా లోని 6 శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఒక్కో నియోజకవర్గంలో మూడు రోజులపాటు వడ్డెర ప్రముఖులతో కలిసి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని చల్లా జయకర్ ప్రకటించా రు.స్థానిక వైష్ణవి స్టడీ సెంటర్లో జరిగిన ఒడ్డెర కులస్తుల ఆత్మీయ సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజ్యాధి కారంతో సాధించలేనిది లేదని కులస్తులు తెల్సుకోవాలన్నారు. రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి నియోజ కవర్గాల్లో వడ్డెర్ల ఓట్లు గెలుపును శాసించ గలుగుతున్నాయని, అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు కాలేకపోతున్నందుకు కారణం రాజకీయ చైతన్యం లేకపోవ డమేనన్నారు.ఈ పర్యాయం రాజకీయ వెనుక బాటుతనాన్ని అధిగమించి మన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుని మన సత్తా చాటుదామని ఆయన అన్నారు. అనంతరం ఆయన్ను ఉద్యోగసంఘ నాయకులు ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో వడ్డెర మేధావుల ఫోరం కన్వీనర్ కె.జీవా నందం బీసీ ఉద్యోగసంఘ నాయ కులు టి.రామాంజులు,రేపన. రామాంజులు బిజెపి ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన.శివప్రసాద్ ప్రముఖ రియల్టర్ రేపన.రాంప్రసాద్ వడ్డెర చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేరంగుల.వెంకటేష్ బత్తల వెంకట్ర మణ,సి.రెడ్డెయ్య దేరంగుల.వెంక టేష్ మల్లెల.రెడ్డప్ప పసుపులేటి ప్రభాకర్ డి.వెంకటేష్ పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

- అన్నమయ్య జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాను న్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య జిల్లా లో కాంగ్రెస్ బలోపేతానికి మైనార్టీ విభాగం శాయ శక్తుల కృషి చేస్తుందని అన్నమయ్య జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా తిరిగి రెండు మూడు నెలల్లో ఖాళీగా ఉన్న అన్ని మైనార్టీ విభాగంలో కమిటీలను భర్తీ చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అన్నమయ్య జిల్లాలో మైనార్టీ సంక్షేమం గురించి సమస్యల గురించి పోరాడే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆయన గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ట్ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు గారి ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ చైర్మన్ షాలిదాదా గాంధీ గారి సూచనల మేరకు త్వరలో జిల్లా వ్యాప్తంగా తిరిగి మైనార్టీలను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెక్రెటరీ యహియా భాష మైనార్టీ నాయకులు మన్సూర్ విక్టోరియాస్ జాకీర్ పాల్గొన్నారు.

పెడదోవా పడుతున్నయువత.. దిశా నిర్దేశంతోనే భవిత..

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: ప్రముఖ స్థానిక స్వచ్ఛంద సంస్థలైన చైతన్య సెల్ సొసైటీ డిలేష్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీల సహకారంతో పోలీస్ శాఖ వారి సౌజన్యముతో పెడదోవ పడుతున్న యువతకు .. దిశా నిర్దేశం చేయాలి.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న యాంటీ ర్యాగింగ్, మహిళల పై లైంగిక వేధింపులు, మత్తుపానియాలు, దూమపానం వంటి వాటికి బానిసలై అఘాయిత్యాలకు పాల్పడుతున్నటువంటి యువతకు అవగాహనా సదస్సు మరియు ఉజ్వల భవిష్యత్తు కై కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని మదనపల్లె పట్టణంలో ఉన్నటువంటి అన్ని స్కూల్స్ , కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చెయ్యడానికి . సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలోని యువత సరైన దిశా నిర్దేశం లేక సంఘ విగ్రహ చర్యలకు అఘాత్యాలకు పాల్పడుతున్నదని వాడినందర్నీ సక్రమమైన మార్గం నడిపించాల్సిన బాధ్యత మన అందరికీ ఉందని అందునా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క పాత్ర సమాజ శ్రేయస్సుకు పాటుపడడంలో కీలకమని అందుకే మాతోపాటు మిమ్మల్ని కలుపుకొని యువతను ప్రగతి బాట లో పయనింప చేద్దామని పిలుపునిచ్చారు.ఇందులో చైతన్య సర్వీస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , అడ్మినిస్ట్రేటర్ బాబు మాట్లాడుతూ, మేము గత 22 సంవత్సరాలుగా బాలల హక్కుల పై పనిచేస్తూ బావి భారత పౌరులను తయారు చేయడమే ఆశయంగా ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మోటివేషనల్ స్పీకర్ రామమూర్తి , శ్రావ్య ఇన్ఫోటెక్ డైరెక్టర్ డిలేష్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ మోహన జమ్ములమడుగు తదితరులు పాల్గొన్నారు.

ఎస్డీహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తిరెడ్డికి నాటా ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జులై 1 2 తేదీలలో నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అమెరికాలోని డల్లాస్ లో జరగ బోయే నాట మహాసభలకు రాయలసీమ జిల్లాలలోని పేరెన్నిక కన్నా ప్రముఖ విద్యాసంస్థ అయిన ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మాజీ యోగివేమన పాలకమండలి సభ్యులు మాజీ వెంకటేశ్వర సెనెట్ మెంబెర్ డివిఎస్ చక్రవర్తిరెడ్డిని ఆహ్వానించారు. డివిఎస్ చక్రవర్తి రెడ్డి ఆంధ్రప్రదేశ్ లోని విద్యాసంస్థల్లో నూతన విద్యా సంస్కరణలు నూతనవిద్యా విధానం గురిం చి ఈయనకు ఎంతో అవగాహనా ఉంది. ఈ నేపథ్యంలో నార్త్ అమెరికాలో జరగబోయే నాటా మహాసభలలో చక్రవర్తి రెడ్డి పాల్గొని విద్యా సంస్కరణలు నూతన విద్యా విధానం గురించి సభలో ప్రసంగించడానికి ఆయనను నాటాప్రతినిధులు ఆహ్వానించారు. ఎస్ డి హెచార్ విద్యా సంస్థలకు చెందిన వేలాదిమంది విద్యార్థులు చదువుతోపాటు డివిఎస్ చక్రవర్తి రెడ్డి క్రమశిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఒక ఎహెస్ఆర్ విద్యాసంస్థలకే చెందుతుంది. నాట మహాసభలకు "చక్రవర్తి రెడ్డిని ఆహ్వా నించడంతో రాయలసీమ జిల్లాలకు చెందినపలువురు ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల అధిపతులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సంక్షేమ పాలనలో అగ్రగామిగా భారత్

బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేద ప్రజల సంక్షేమ పాలనలో ప్రధాని నరేంద్రమోడి భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపారని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నరేంద్ర మోడి 9సంవత్సరాల పాలన కార్యక్రమంలో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోడి 9సంవత్సరాల పాలనలో దేశంలో పెనుమార్పులు తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి 11.12లక్షల మంది రైతలు లబ్దిచేకూరారన్నారు. రాష్ట్రంలో రూ.2లక్షల 80కోట్లు రైతుల అకౌంట్లో ప్రతి ఏడాది రూ.6వేలు చొప్పున కేంద్రం అందిస్తుందని అన్నారు. అయితే కేంద్ర అందిస్తున్న పథకాలు, నిధులు మేం అందిస్తున్నాం అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెబుతున్నారన్నారు. జగనన్నా కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి ఒక్క లబ్దిదారునికి రూ.1లక్ష 80వేలు కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్నదని, కేవలం ఇళ్ల నిర్మాణాన్ని రాష్ట్రంలో చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన కింద గ్రామీణ ప్రాంతాలలో రైతుల పొలాలకు అనుసంధానం చేస్తూ 7లక్షల రహదారులు నిర్మించారన్నారు. దేశంలో 55వేల కిలోమీటర్ల నిర్మాణాన్ని ఏర్పాటుచేసిన ఘనత మోడికే దక్కుతుందన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు ఆర్టికల్ 370తీసుకువచ్చారని అన్నారు. దేశప్రజల సంక్షేమం కోసం నరేంద్రమోడి అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సీన్ను అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముద్రా యోజన, స్కిల్ ఇండియా, స్కిల్ డెవలప్మెంట్ తీసుకువచ్చిన ఘణత ప్రధాని మోడీదే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఎమర్జెన్సీ సాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో భూ మాఫియా, ఇసుక, ల్యాండ్, శ్యాండ్ మాఫియా పెరిగిపోయాయని అన్నారు. మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై బీజేపీ జాతీయ నాయకులు నడ్డ, కేంద్ర హెూంమంత్రి అమిత్షాలు ప్రజలకు వివరించారన్నారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్రంలో జగన్ బటన్ నొక్కి ఆ నిధులు తామే మంజూరు చేస్తున్నట్లు గొప్పలు చెబుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అన్ని రాష్ట్రాలను అభివృద్ధి పథంలో పయనించాలన్నా ఉద్దేశం తో కృషి చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం అవినీతి అక్రమాలు పెట్రేగిపోయాయని కేంద్రం మంజూరు చేస్తున్న నిధులను సైతం స్వాహా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో తన హస్తం కూడ ఉందని నాపై బురదజల్లరని అయితే సీబీఐ నన్ను కూడ విచారించిందని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ ఎవరెవరు ఉండేది అందరికి ముద్దాయిలుగా ప్రకటించిందని ఇప్పటికే 8మంది ముద్దాయిలను చేర్చిందని, ఇంకా 6మంది ముద్దాయిలను చేర్చే పరిస్థితిలో సీబీఐ ఉందని జూలై 3వతేది వివేకానందరెడ్డి హత్యకేసులో పూర్తి ముద్దాయిలను తేలుస్తుందన్నారు. రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్యేల మొదలు ముఖ్యమంత్రి స్థాయి వరకు అవినీతి అక్రమలు పెంచి పోషిస్తూ ప్రజల సొమ్మును దోపిడి చేస్తున్నారన్నారు. రూ.60అమ్మే చీప్ లిక్కర్ను రూ.200కు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలతో పాటు నిత్యావక సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెరిగిపోయి పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీకే శ్రీకారం చుడుతున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గ అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అక్రమాలు పెరిగియయాని అన్నారు. ఇక్కడ అవినీతి, అక్రమాలతో రూ.2వేల కోట్లు సంపాదించారని స్థానిక ఎమ్మెల్యేనే స్వయంగా చెప్పారన్నారు. లోకేష్ పాదయాత్రకు ముందు స్థానిక ఎమ్మెల్యే పత్రికల వారితో మాట్లడుతూ లోకేష్ పాదయాత్ర చేసేది కేవలం ఎమ్మెల్యే అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతారని రూ.2వేల కోట్లు సంపాదించానని ఎమ్మెల్యేనే స్వయంగా 2రోజుల ముందు తెలపడం గమనార్హం అని పేర్కొన్నారు. వైకాపా చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని భవిశ్యత్తులో వైసీపీ పార్టీకి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో దిద్దికుంట వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించగా ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ కలయిక

విశాలాంధ్ర-పీలేరు: పూర్వపు విద్యార్థుల కలయిక అపూర్వ సమ్మేళనం పీలేరులో నిర్వహించబడినది స్థానిక ప్రభుత్వ గవర్నమెంట్ హై స్కూల్ నందు 2002 - 03 సంవత్సరం బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు సమన్వయంతో కలసి అపూర్వ సమ్మేళన కలయిక కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమానికి గురువులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి గురుభక్తి చాటుకుని వారికి తమదైన శైలిలో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమం లో పూర్వపు ఉపాధ్యాయులు ప్రస్తుతం తిరుపతి డివైఈవో ఆనంద రెడ్డి, రిటైర్డ్ డి వై ఈవో దయానంద రెడ్డి, కవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ లు రమణారెడ్డి, సులోచన, అనురాధ, ముదుపుల వేముల హెచ్ఎం రామ మూర్తి, ఉపాధ్యాయులు మహాలక్ష్మి , సరస్వతి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ గంగిరెడ్డి, ప్రస్తుత పీలేరు గవర్నమెంట్ హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ నటరాజ లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులను ఉద్దేశించి వారి పూర్వపు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత మీ అందరితో ఈ విధంగా కలవడం ఈ దినం చాలా సంతోష దాయకంగా ఉందని ముక్తకంఠంతో తెలిపారు. నేటి ఈ కంప్యూటర్ కాలంలో పోటీపడి గతంలో మీరు తెలుగు మీడియం లోనే చదువుకొని అనేకమంది మా కన్న మంచి హెూదాల్లో ఉద్యోగాలు చేస్తూ మంచి పొజిషన్లో , విదేశాల్లో ఉండడం మాకు చాలా గర్వకారణంగా ఉందని అదేవిధంగా మీ పిల్లలను కూడా తీర్చిదిద్దాలని తెలియజేశారు. మానవ జీవితం మనందరం కూడా నిమిత్త మాత్రులమని ఎక్కువగా అత్యాశ పెట్టుకోకుండా ఉన్న కాటికి సంసారాలు చక్కదిద్దుకుంటూ తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకుంటూ సకుటుంబ సమేతంగా సంతోషం గా గడపాలని అదేవిధంగా మీ తోటి చదువుకున్న అమ్మాయిల కైన, అబ్బాయిలకు అయినా ఎవరికైనా కావచ్చు ఏదైనా సమస్య వస్తే వారికి ఆర్థికంగా గాని, సామాజికంగా గాని, మాట పూర్వకంగా గాని భరోసా ఇచ్చి ధైర్యంగా అండగా నిలబడి వారికి మేమున్నామని భరోసా ఇవ్వాలని అదే మీరు మాకు ఇచ్చే గురువులకు గురుభక్తి అని హితవు పలికారు సమావేశం విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాలని ఉద్దేశంతోనే ఎంతో మందిని కొట్టిన తిట్టింటాము అవన్నీ మనసులో పెట్టుకోకుండా 20 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తుపెట్టుకుని మళ్ళీ మాకు ఈ సన్మానం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కంట తడి పెట్టుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆనాడు అంత క్రమశిక్షణగా మీరు మాకు మీ అమూల్యమైన ఆమని వెచ్చించి మాకు ఉన్నతమైన విద్యను అందించారని, ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామని అది మీరు మాకు పెట్టిన బిక్షేనని మేము ఎప్పుడు మిమ్మల్ని తిట్టుకోలేదని మేము గురువులు గానే భావిస్తామని మా జీవితాంతం మీరు ఉన్నంతకాలం మిమ్మలను ఆరాధిస్తూ ఉంటామని తెలియజేశారు సమావేశం అనంతరం ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి సత్కరిం చారు. అనంతరం ఏర్పాటుచేసిన విందు భోజనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసిమెలిసి భోజనం తింటూ ఉపాధ్యాయులకు విద్యార్థులు సప్పర్యలు చేసి ఒకరికి ఒకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఒకరికి ఒకరు మాట్లాడుకుంటూ ఉదయం నుండి సాయం కాలం వరకు ఆహ్లాదకర వాతావరణంలో గడిపి సాయం కాలం నిట్టూర్పుగా ఒకరికి ఒకరు వీడ్కోలు పలుక్కుంటూ తిరుగు ముఖం పట్టారు ఈ కార్యక్రమంలో 2002 - 03 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం రాయచోటి పట్టణంలోని అమీర్ పంక్షన్ హాల్ లో జరిగిన అన్నమయ్య కార్పెంటర్ అసోసియేషన్ రాయచోటి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కార్పెంటర్లకు అన్నివేళలా తోడుగా నిలుస్తారన్నారు.నిర్మాణ రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతోందన్నారు.రాయచోటి పట్టణం చుట్టూ నారాయణరెడ్డిగారిపల్లె సమీపంలో 7 వేల గృహాలు, చెన్నముక్కపల్లె లో 3 వేల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. రాజీవ్ స్వగృహ,ఎం ఐ జి లే ఔట్ లలో కూడా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇతర పట్టణాలకు ధీటుగా రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి పరుస్తున్నామన్నారు.కార్పెంటర్లు నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కార్పెంటర్లకు గుర్తింపు కార్డులను ఎంఎల్ఏ చేతులమీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు జిలానీ బాష, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్ పాల్గొన్నారు.